క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

మునగాల: మండల కేంద్రంలోని ఆదర్శపాఠశాలలో 2025–26వ విద్యాసంవత్సరానికి సంబంధించి ఆరో తరగతి నుంచి పదో తరగతిలో ప్రవేశానికి విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బూర సైదయ్య గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆరో తరగతిలో 100 సీట్లు 7నుంచి పదో తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఆరో తరగతి ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 13న ఉదయం 10గంటల నుంచి 12గంటల వరకు, 7నుంచి 10తరగతిలో ప్రవేశానికి మధ్యాహ్నం 2గంటల నుంచి 4 గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఫిబ్రవరి 28లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

హుస్సేన్‌బాద్‌లో వైద్యశిబిరం

మోతె: మోతె మండల పరిధిలోని హుస్సేన్‌బాద్ గ్రామంలో హైదరాబాద్ జెమ్ కిడ్నీ ఆస్పత్రి వారు హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కిడ్నీ వైద్య నిపుణులు డాక్టర్ సంతోష్ సుమారుగా 100 మందికి ఆరోగ్య పరీక్షలు చేశారు. కిడ్నీ సంబంధిత వ్యాధి ఉన్న వారిని గుర్తించి వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్లు నరేష్, దీప, శరణ్య, విద్యాసాగర్, రవితేజ, ప్రవీణ్‌కుమార్, శంకర్, యూత్ సభ్యులు నిమ్మల బుచ్చిలింగం, కొమ్ము వసంతకుమార్, ఆవుల మహేష్, చిలివేరు ఉమేష్, ఆవుల వీరయ్య, కాంపాటి నాగమణి పాల్గొన్నారు,

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ


దుప్పట్లు పంపిణీ చేస్తున్న యువసేన సభ్యులు

మఠంపల్లి: మఠంపల్లిలో వృద్ధులకు యువసేన సభ్యులు ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు కాంపాటి సందీప్, ఉపాధ్యక్షుడు వల్లప్పదాసు ఉపేందర్, గురువయ్య, జోసు, నాగరాజు, సాయి, సైదులు, నరసింహ, సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుడికి అభినందన


క్రీడాకారుడిని అభినందిస్తున్న వాకర్స్ క్లబ్ సభ్యులు

కోదాడ: కేరళలో గత నెల నిర్వహించిన సౌత్ జోన్ వాలీబాల్ పోటీల్లో ఎంజీ యూనివర్సిటీ టీం తరుపున ఆడిన అనంతగిరి మండలానికి చెందిన క్రీడాకారుడు తోట శ్యామ్‌ను ఆదివారం వాకర్స్ క్లబ్, వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు సన్మానించారు. కోదాడ బాలుర పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో న్యాయవాది ఈదుల కృష్ణయ్య, గట్ల కోటేశ్వరరావు, రవికుమార్, వెంకటయ్య, కళ్యాణ్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

కోదాడ రూరల్: ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మొలుగూరి గోపయ్య కోరారు. ఆదివారం మండల పరిధిలోని కూచిపూడి గ్రామానికి చెందిన శెట్టి నాంచారయ్య వ్యవసాయ క్షేత్రంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతులు శెట్టి నాంచారయ్య, శెట్టి నరేష్, తులసి నాయక్ పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే నేర్చుకోవాలి


సర్టిఫికెట్లను చూపుతున్న విద్యార్థులు

సూర్యాపేటటౌన్ : ఆత్మరక్షణకు ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాల్సిన అవసరం ఉందని ఏబీసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. సుమన్ షాటో ఖాన్ స్పోర్ట్స్ దూ అకాడమీ ఆధ్వర్యంలో కరాటే మాస్టర్ జెవి రమణచే సంవత్సరం పాటు శిక్షణ తీసుకున్న విద్యార్థులకు ఆదివారం స్థానిక బేబీమున్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరాటే బెల్టులు, సర్టిఫికెట్లను ప్రదానం చేసి మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా కరాటే పేరొందిందని, సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఇంత పెద్ద ఎత్తున విద్యార్థులు శిక్షణ తీసుకోవడం అభినందనీయమన్నారు. కరాటే నేర్చుకుంటే మనల్ని మనం కాపాడుకునే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా కేంద్రంలో కరాటే మాస్టర్ జెవి రమణ చే శిక్షణ పొందిన 20 మంది ఎల్లో, 20 మంది ఆరెంజ్, 8 మంది గ్రీన్, ఇద్దరు బ్లూ, ఒకరు పర్పుల్ బెల్టులను సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, నాయకులు నూకల సుదర్శన్ రెడ్డి, అబ్దుల్ రహీం, కరాటే మాస్టర్లు ఉన్నారు.

కంపచెట్లతో కమ్ముకున్న కాల్వలు

- మరమ్మతులకు నోచుకోని ఎస్సారెస్పీ మైనర్ కాల్వలు
- చివరి ఆయకట్టుకు చేరని నీరు


రావిపహాడ్‌- సర్వారం గ్రామాల మధ్య 22ఎల్ కాల్వలో పెరిగిన కంప చెట్లు

మోతె: శ్రీరాంసాగర్ కాలువల ద్వారా చివరి ఆయకట్టుకు సాగు నీరు చేరాలంటే పెద్ద సమస్యగా మారింది. మైనర్ కాల్వలు, పిల్ల కాల్వలు ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోక కంపచెట్లతో దర్శనమిస్తున్నాయి. మరికొన్ని ఆక్రమణకు గురై ఆనవాళ్లు కోల్పోతున్నాయి. శ్రీరాంసాగర్ కాల్వలు తవ్వి 20 ఏళ్లు గడుస్తున్నా కాల్వల్లో సరిగా నీళ్లు రాక రైతులు అష్టకష్టాలు పడుతున్నారు.

తూములకు షట్టర్లు కరువు

కోదాడ నియోజకవర్గంలోని మోతె, నడిగూడెం, మునగాల మండలాల్లో సుమారుగా 35వేల నుంచి 40 వేల ఎకరాలకు పైగా సాగు నీరు అందించేందుకు ఎస్సారెస్పీ కాల్వలు తీశారు. డీబీఎం 71 ప్రధాన కాల్వకు అనుసంధానంగా నిర్మించిన 36ఎల్, 22ఎల్ కాల్వల ద్వారా మోతె, నడిగూడెం, మునగాల మండలాలకు లోయర్ మానేరు డ్యాం నుంచి గోదావరి జలాలు వస్తాయి. సాగు నీరు చేరేందుకు మైనరు కాల్వలు, పిల్ల కాల్వలు నామమాత్రంగా నిర్మించారు. వీటి నిర్వహణ సరిగా లేకపోవడంతో చివరి వరకు సాగు నీరు అందడం లేదు. యాసంగి సీజన్‌లో ఎస్సారెస్పీ కాల్వల ద్వారా వారబందీ పద్ధతిలో నీటిని విడుదల చేసినా మైనరు కాల్వల నిండా చెట్లు పెరిగి నీళ్లు ముందుకు వెళ్లలేని పరిస్థితి. తూములకు ఎక్కడా షట్టర్లు లేవు. దీనికితోడు అక్కడక్కడా రైతులు కాల్వలకు గండ్లు పెట్టుకున్నారు. ఇన్ని ఇబ్బందులతో చివరి ఆయకట్టుకు సాగు నీరు అందించడం అధికారులకు కత్తిమీద సాములా మారింది. కాల్వల్లో పెరిగిన చెట్లు తొలగించి, ధ్వంసమైన షటర్లు మరమ్మతులు చేసి చివరి భూములకు నీరు అందించాలని రైతులు కోరుతున్నారు.

ప్రతిపాదనలు సిద్ధం చేశాం

కాల్వల మరమ్మతుల కోసం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాం. వారి ఆదేశాల మేరకు నిధుల మంజూరీకి ప్రతిపాదనలు సిద్ధం చేశాం. కాల్వల్లో చెట్లు తొలగింపు, షట్టర్ల ఏర్పాట్లు ఇతర మరమ్మతులు చేపడుతున్నాం. ఇప్పటికే లస్కర్లు కాల్వల్లో అడ్డుగా ఉన్న చెట్లు తొలగింపు పనులు చేస్తున్నారు. నిధులు విడుదల కాగానే పూర్తి స్థాయిలో పనులు చేపడుతాం.

– రమేష్, నీటిపారుదల శాఖ డీఈఈ

హామీలు అమలుచేయాలి


మాట్లాడుతున్న శ్రీరాములు

మునగాల: కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని సీపీఎం మండల కమిటీ కార్యదర్శి బుర్రి శ్రీరాములు కోరారు. ఆదివారం మునగాల మండల కేంద్రంలోని అమరవీరుల స్మారకభవనంలో చందా చంద్రయ్య అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలుచేయాలన్నారు. అర్హులైన నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలన్నారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా, జూలకంటి విజయలక్ష్మి, స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు స్టాలిన్‌రెడ్డి, వీరబోయిన వెంకన్న, ఉపేందర్, మల్లారెడ్డి, వెంకటకోటమ్మ, నాగయ్య, కృష్ణారెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనం

హుజూర్‌నగర్ : సమాజంలో దివ్యాంగులకు సముచిత స్థానం కల్పించాలని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కుక్కడపు రామ్మోహన్ రావు అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన పట్టణ దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. దివ్యాంగులకు అవకాశం కల్పిస్తే అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. అనంతరం ఆ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గౌరవ సలహాదారులు ఆకుల రాము, దామెర అనంతలక్ష్మి, పట్టణ అధ్యక్షుడు వీరాంజనేయులు, కార్యదర్శి ఖాదర్ మండల కన్వీనర్ పిచ్చయ్య, లక్ష్మణరావు, శ్రీనివాస్, అసోదు, శ్రీను, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, రూపారాణి, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.


సంఘం క్యాలెండర్లు పంపిణీ చేస్తున్న నాయకులు

గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘ కార్యవర్గం ఎన్నిక


హుజూర్‌నగర్: అభివాదం చేస్తున్న గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు


కోదాడలో ప్రతిజ్ఞ చేస్తున్న గౌడ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ సభ్యులు

హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ నియోజకవర్గ గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం సమావేశం ఆదివారం స్థానిక కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బెల్లంకొండ రామచందర్ గౌడ్, అధ్యక్షుడిగా తుమ్మల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మొక్క రమేష్, కోశాధికారిగా పెండెం రాంబాబు, ఉపాధ్యక్షులుగా దాసు అంజయ్య, పెండెం సైదులు, కారింగుల కృష్ణమూర్తి, అసోసియేట్ అధ్యక్షుడిగా దొంతగాని పుల్లయ్య, సహాయ కార్యదర్శిగా రౌతు సత్యనారాయణ, బత్తిని హుస్సేన్, కాసాని హైమావతి, యరగాని గోవింద్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పెండం మురళి, ఆర్గనైజింగ్ మహిళా కార్యదర్శిగా పెండెం నాగమణి ఎన్నికయ్యారు.

డివిజన్ కమిటీ ఎన్నిక

కోదాడ రూరల్: గౌడ కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలని గౌడ ఉద్యోగుల సంఘం నాయకుడు కాంపాటి రాధాకృష్ణ గౌడ్ కోరారు. ఆదివారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో కోదాడ డివిజన్ గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా మండవ ఉపేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కొండా శ్రీనుగౌడ్, ఉపాధ్యక్షుడిగా బట్టుపల్లి శ్రీనివాస్, కారింగుల కళ్యాణి, వట్టికూటి సురేష్, గౌరవ అధ్యక్షులుగా బెల్లంకొండ గోవర్ధన్ గౌడ్, కార్యదర్శులుగా మండవ సతీష్, నారగాని సునీత, బెల్లంకొండ కన్నయ్య, బత్తిని రాజీవ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బెల్లంకొండ రామ్మూర్తి గౌడ్, ఎన్నికల అధికారి పబ్బతి వెంకటేశ్వర్లు, జిల్లా గౌరవ అధ్యక్షుడు సాయి బాబు, సమన్వయ కర్త గుండు సైదులు తదితరులు పాల్గొన్నారు.

మోతె మండల అభివృద్ధికి కృషి


సర్వారంలో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి

మోతె: మోతె మండల అభివృద్ధికి కృషి చేస్తానని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు. ఆదివారం మోతె మండలంలోని సర్వారం, రావికుంటతండా, రామునితండా, రాందాస్ తండాల్లో రూ.5.25 లక్షలతో చేపట్టిన బీటీ రోడ్ల నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. అనంతరం రామునితండాలో హలావత్ జమిలి దశదిన కర్మలో పాల్గొని, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రావిపహాడ్‌లో గంద్రాతి సాయమ్మ చిన్నకర్మలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు మాత్యనాయక్, పి పుల్లారావు, నాయకులు మైనంపాటి గుర్వారెడ్డి, సామ చినవెంకటరెడ్డి, మిక్కిలినేని రాము, మామిడి వెంకటేశ్వర్లు, ఎలుగు వీరన్న, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

మోతె: మోతె మండల పరిధిలోని రావిపహాడ్ గ్రామంలో నిర్మిస్తున్న ఎస్ఎంకే ఇథనాల్ కంపెనీకి ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ ఆదివారం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతికి వినతిపత్రం అందజేశారు. వారిలో మట్టిపెల్లి సైదులు, మండారి డేవిడ్ కుమార్, నల్లెడ మాధవరెడ్డి, గంట నాగయ్య, అలుగుబెల్లి వెంకటరెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మునగాల: మండలంలోని పలు గ్రామాలకు చెందిన 40మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.14లక్షల 500 సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం కోదాడలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మావతి అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, మండల నాయకులు పనస విజయ్, ఉప్పుల జానకి రెడ్డి, దేవినేని రవి, కొంపెల్లి వీరబాబు, సుంకర పిచ్చయ్య, గన్నా నరసింహారావు, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తక్కెళ్లపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం మహాసభలను జయప్రదం చేయాలి


హుజూర్‌నగర్‌రూరల్: మాట్లాడుతున్న బ్రహ్మం

హుజూర్‌నగర్‌రూరల్: సంగారెడ్డిలో నిర్వహించనున్న సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం కోరారు. ఆదివారం హుజూర్‌నగర్ మండల కేంద్రంలోని అమరవీరుల భవనంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు తంగెల్ల వెంకటచంద్ర, నాగమ్మ, భిక్షం, ఖాశీం, వెంకటరెడ్డి, సైదా, నరసింహాచారి, తిరుపయ్య, గోపరాజు పాల్గొన్నారు.

మహాసభల కరపత్రాల ఆవిష్కరణ

గరిడేపల్లి: సీపీఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌కె యాకూబ్ కోరారు. ఆదివారం గరిడేపల్లి మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో రాష్ట్ర మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రేపూరి హుస్సేన్, కపిల్, టేకుమట్ల సత్యం, బండ్ల వెంకన్న, లచ్చయ్య, కృష్ణ, సైదమ్మ, స్వప్న, మౌనిక, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి

నడిగూడెం: సంగారెడ్డిలో నిర్వహించనున్న సీపీఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు. ఆదివారం నడిగూడెం మండల పరిధిలోని వల్లాపురంలో నిర్వహించిన సీపీఎం గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు ఆనిఫ్, సైదాహుస్సేన్, వెంకటాచారి, ఉపేంద్రచారి, నాగేంద్రచారి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నారాయణపురంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి

నడిగూడెం: మండల పరిధిలోని నారాయణపురంలో ఆదివారం ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తయింది. గ్రామంలో 414 ఇళ్లకు దరఖాస్తులు చేసుకోగా 407 ఇళ్ల సర్వే పూర్తి కాగా.. మరో ఏడు ఇళ్లకు సంబంధించి ఇతర గ్రామాల్లో యాప్‌లో అప్‌లోడ్ చేసినట్లు పంచాయతీ కార్యదర్శి పృథ్వీ తెలిపారు.

ధ్యానం దినచర్యలో భాగం చేసుకోవాలి


ధ్యానంపై అవగాహన కల్పిస్తున్న ధ్యాన శిక్షకుడు రామారావు

హుజూర్‌నగర్: ప్రతి వ్యక్తి దినచర్యలో ధ్యానం ఒక భాగం చేసుకోవాలని ధ్యాన శిక్షకులు (ప్రిసెప్టర్లు) రామారావు, బీసీహెచ్ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని బృందావనం కాలనీలో ధ్యానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయుష్ యోగా శిక్షకులు రామాంజిరెడ్డి పాల్గొన్నారు.

భట్రాజులకు రాజకీయాల్లో ప్రాధాన్యం కల్పించాలి


రఘురామరాజు, శేషంరాజును సన్మానిస్తున్న భట్రాజ్ సంఘం నాయకులు

హుజూర్‌నగర్: ప్రభుత్వం భట్రాజులకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించాలని బట్రాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్ రాజు కోరారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని టౌన్‌హాల్‌లో సంఘం జిల్లా మొదటి వార్షికోత్సవ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భట్రాజ్ కులస్తులకు సంక్షేమ పథకాలు అందించాలన్నారు. సంఘం కోసం పనిచేసిన రాష్ట్ర, జిల్లా నాయకులను సన్మానించారు. అదేవిధంగా పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ.4వేల చొప్పున 15 మందికి గోల్డ్ మెడల్, డిక్షనరీలు అందజేశారు. కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షుడు బొల్లెపల్లి రఘురామరాజు ప్రధాన కార్యదర్శి దేనుమకొండ శేషం రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు కూరపాటి నరసింహారాజు, నరస రాజు, శంకరరాజు, బహటం శ్రీనివాసరాజు, తంగెళ్ల వెంకట చంద్ర, నక్క రమాదేవి, జయప్రద, తంగెళ్ల శైలజ, కూరపాటి కృష్ణంరాజు, రఘురామరాజు, సరికొండ గణపతి రాజు, కోలాహలం లక్ష్మణ్ రాజు, బొల్లెపల్లి సీతారామరాజు, పట్టంరాజు రామరాజు, సందేశ్‌ని శ్రీనివాస రాజు, తంగేళ్ల పిచ్చంరాజు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు భరోసా

నేరేడుచర్ల: సీఎం సహాయనిధి పేదలకు భరోసా నిలుస్తోందని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ అన్నారు. నేరేడుచర్ల పట్టణంలోని 5వ వార్డులో పేరం సైదమ్మ, మన్నెం గౌతమ్‌లకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ అలక సరిత, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి, భగవంతరెడ్డి, రాంరెడ్డి, మల్లారెడ్డి, శ్రీను, నాగార్జునరెడ్డి, మధు, సైదిరెడ్డి, సందీప్, శ్యాం పాల్గొన్నారు.


సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్, వైస్ చైర్‌పర్సన్ అలక సరిత

పెరిక కులస్తులు ఐక్యంగా ఉండాలి


నూతన అధ్యక్షుడిని సన్మానిస్తున్న సభ్యులు

కోదాడ రూరల్: నూతనంగా ఎన్నికైన పెరిక సంఘం అధ్యక్షుడు హాసనాబాద్ రాజేష్, గౌరవ అధ్యక్షుడు పాయిలి కోటేశ్వరరావుకు ఆదివారం కోదాడ పట్టణంలోని పెరిక హాస్టల్‌లో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పెరిక సంఘం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ.. పెరిక కులస్తులు ఐక్యంగా ఉండి, అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పెరిక సంఘం నాయకులు కృష్ణ, ప్రభాకర్, రామినేని శ్రీను, బొలిశెట్టి కృష్ణయ్య, జనార్దన్, రామినేని సత్యనారాయణ, వనం నాగేశ్వరరావు, కేఎస్‌రావు, బచ్చు శ్రీను, బత్తిని కృష్ణ, బుడిగం కిరణ్, జయరామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎంపిక

మఠంపల్లి: మండలంలోని అల్లీపురంలో ఆదివారం ఎంఎస్‌పీ నియోజకవర్గ అధ్యక్షుడు ప్రసాద్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ప్రభు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ కమిటీని ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా గణేష్, ఉపాధ్యక్షుడిగా నరేందర్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధిగా రాము, కార్యదర్శిగా నాగేశ్వరరావు, ఇతర కార్యదర్శులుగా లాజర్, వినోద్, శాంతికుమార్, కార్యవర్గ సభ్యులుగా సన్నీ, ప్రశాంత్, కనకయ్య, నరేష్, రాంబాబు, గౌరవ సలహాదారులుగా కోటేశ్వరరావు, వీరయ్య, గోపయ్య ఎంపికయ్యారు.

నిత్యావసర సరుకుల పంపిణీ


నిత్యావసర సరుకులు అందజేస్తున్న క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల: నేరేడుచర్ల పట్టణంలోని రామాపురం రోడ్డులో నిరుపేద కుటుంబానికి చెందిన నాగార్జున పాపాచారికి ఆదివారం సోమప్ప దేవాలయం, వాసవి క్లబ్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు కొత్త లక్ష్మణ్, కందిబండ శ్రీనివాస్‌రావు, నటరాజ్, పుల్లయ్య, రామ్మూర్తి, రాము తదితరులున్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

నేరేడుచర్ల: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయినా నేటికీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీజేపీ మండల అధ్యక్షుడు పార్థనబోయిన విజయ్‌కుమార్ ఆరోపించారు. ఆదివారం నేరేడుచర్లలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో రైతులు మోసపోతున్నారన్నారు. ఖరీఫ్‌లో ఇవ్వాల్సిన రైతు భరోసా నేటికీ అందలేదన్నారు. సమావేశంలో ఆ పార్టీ నాయకులు పల్లెపంగ వీరబాబు, దిద్దకుంట్ల విజయ్‌రెడ్డి, పవన్, సతీష్, ప్రవీణ్, కరరుణాకర్, కిరణ్ తదితరులున్నారు.


మాట్లాడుతున్న పార్థనబోయిన విజయ్‌కుమార్

వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు


జ్ఞాన సరస్వతి ఆలయంలో నిర్వహించిన పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు

హుజూర్‌నగర్: ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా హుజూర్‌నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో గల శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో ఆదివారం శ్రీకృష్ణ, గోదా, రామానుజుల వారికి అష్టోత్తరాలతో పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణ, గోదా దేవి ఉత్సవ మూర్తులను పూలు, తులసీమాలతో అలంకరించి పల్లకి సేవలో ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

అభయాంజనేయ స్వామి ఆలయంలో..

పట్టణంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో గోదాదేవి అమ్మవారికి పూలు, పండ్లతో విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు, ఆలయ పాలకవర్గం, గోదా సేవా తరంగణి సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

నిరంతరం సేవలు అందిస్తే మంచి గుర్తింపు

నేరేడుచర్ల: నిరంతరం సేవలు అందిస్తే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని న్యాయవాదులు సుంకరి క్రాంతికుమార్, ప్రదీప్తి అన్నారు. ఆదివారం నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్నెలో గ్రామ సేవకులతో పాటు మాజీ సర్పంచ్ వాణి శ్రీరామ్మూర్తిలను సన్మానించారు. అనంతరం రూ.12 వేల విలువ గల దుస్తులను పారిశుద్ధ్య సిబ్బందికి అందజేశారు.


వాణిశ్రీరామ్మూర్తిలను సన్మానిస్తున్న న్యాయవాదులు

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం


శ్రీను కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

హుజూర్‌నగర్‌రూరల్: మండలంలోని బూరుగడ్డకు చెందిన చింతశ్రీను కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. స్థానిక టీఆర్ఎస్‌కేవీ ఆధ్వర్యంలో రూ.60వేల ఆర్థికసాయాన్ని వివిధ ట్రేడ్ యూనియన్ నాయకులు కలిసి ఆదివారం బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో సైదులు, సలిగంటి జానయ్య, చింతకాయల పర్వతాలు, ఎర్రయ్య, వీరబాబు, బాలకృష్ణ, బ్రహ్మం, లింగయ్య, వెంకన్న, మల్లయ్య పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం

శ్రీనివాసపురంలో దగ్గుబాటి అనిల్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు అతడి చిన్ననాటి స్నేహితులు రూ.40వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో సత్యబాబు, ప్రవీణ్ పాల్గొన్నారు.

చౌటపల్లి దేవాలయ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

మఠంపల్లి: మండలంలోని చౌటపల్లిలోగల శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి దేవాలయ నూతన పాలకవర్గం ఆదివారం ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ మంజుల ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేశారు. చైర్మన్ సింగారపు సైదులు, పాలక వర్గ సభ్యులు కంచాల వీరారెడ్డి, పుట్టపాకుల మల్లేశ్వరి, ఉబ్బపల్లి సైదులు, ఐతగాని శివ, అర్చకులు నరగిరినాదుని కృష్ణమాచార్యులు, ఈఓ శంభిరెడ్డి, నాయకులు శివారెడ్డి, మంజీనాయక్, కిషోర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కొండేటి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఆలయ నూతన పాలకవర్గాన్ని అభినందిస్తున్న నాయకులు